సరస్వతీ పుత్రుడు శ్రీ పుట్టపర్తి

"ఈ తీలపైన దడలేటి అందుతాండవమాడ
అలల త్రోపుడుల త్రొన్నెల పూవు కదలాడ
మొనసి పాలముపైన ముంగురులు చెరలాడ
కనుబొమ్మలో మధుర గమనములు నడయాడ
కనుపానలో గౌరి కవ్వు బింబింప
కనుదూపులను తడుగ కౌముకము చుంబింప
కదగి మూడవకంట కటిక నివ్వులు రాల
కరుచు పేర్చి పెదవిపై కటిక నవ్వులు వ్రేల
దిమిదిమి ధ్వని నరిగ్గిరి గర్భములు దూగ
అమిత సంరంభ హాహాకారములు రేగ
అదెనమ్మా శివుడు - పాదెనమ్మా భవుడు
—'శివతాండవం'

శ్రీ శివశంకరస్వామి మాట్లో "ఈ కావ్యం ఆంధ్ర సరస్వతికి ఉజ్వల మాతనాలంకారం, కల్పన అతిలోకము. అర్థము గంభీరము, అశయము అత్యుదాత్తము సంగీత, సాహిత్య నాట్య సంకేతములు సరసముగా సంక్షిప్తంగా ఈ కృతిలో యిమిడిపోయినవి నా దృష్టిలో ఆధునిక సాహిత్యమున యిటువంటి గేయ కృతి యింకొకటిలేదు"

సంగీత, సాహిత్య, నాట్య సంకేతములు సమపాళంగా మేళవించబడ్డ అమరప్రయోగ 'శివతాండవకావ్యం' ఆంధ్రదేశంలోని కవి పండితులకు ప్రజాకోటికి ఈ కావ్యం కలిగించిన చైతన్యం అనన్య సాధ్యమైనది.

"అపురూపమైన ప్రతిభ, దానికి మించిన బహుభాషా పాండితి, పాండితికి తగిన బహుముఖ వ్యుత్పత్తి- వ్యుత్పత్తికి తగిన ధారణ, ధారణను సార్థకంచేసే నిరర్గళ వాగ్ధాటి, వాగ్ధాటిని పొంకంగా కుందించే సుందర వచన రచనాధారి'- వీటి స్వరూపమే శ్రీ మాన్ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు.

పైన పేర్కొన్న గేయం, శివతాండవ కావ్యంలోనిదీ, రచయిత పుట్టపర్తివారనీ పాఠకులు తేలికగా గ్రహించి వుంటారు. రాయలసీమ కవిరాజహంసల కెందరికో నిలయము, ఆంధ్ర సాహిత్యంలో అనేక రచనలు చేసి పేరు గడించిన శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ వె కొమ్మూరి శ్రీనివాస మూర్తి, శ్రీ వీ. వి. సుబ్బన్న శతావధాని శ్రీ కరణం అళ్వర్దరావు ప్రభృతులవ టికవులు పండితులు, విమర్శకులు నేడెందరో రాయలసీమలో, తెలుగుచుక్కలవలె ఆంధ్రసాహిత్యాకాశాన్ని దగద్దగాయమానం చేస్తున్నారు వారిలో వేగుచుక్క, శ్రీ పుట్టపర్తివారి 52 వ జన్మదిన సందర్భంగా (28-3-65) నేడాయన జీవిత సాహిత్యాలను కొద్దిగా అవలోకనం జేసి సంతోషిద్దాం.

పుట్టపర్తివారు మాకామహుల గ్రామమైన దియ్యేడులో జన్మించారు. తల్లి పేరు కొండమ్మ. తండ్రి శ్రీనివాసాచార్యులు. తల్లి సంస్కృత కవయిత్రి, తండ్రి సంస్కృతాంధ్ర పండితులు

నవ్యాంధ్ర కవితా వాహినిని రాయలసీమలో పరవళ్లు త్రొక్కుతూ ప్రవహింపచేసిన "భగీరథుడు", "మహాకవి" "సరస్వతీ పుత్ర" శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు గారి 52 వ జన్మదినం ఇటీవలనే (మార్చి 28) గడచింది ఉగాది సందర్భంగా రచయిత శ్రీ పుట్టపర్తి జీవిత విశేషాలను, బహుముఖరచనా వైశిష్ట్యాన్ని ఈ వ్యాసంలో వివరించుతున్నారు

పెనుగొండ ఉన్నత పాఠశాలలో వారు ఆంధ్ర పండితులుగా నుండెడివారు. పుట్టపర్తివారి పూర్వులు సంయితము సంస్కృతమునందు దక్కువని పాండితి, రచనాశక్తియు గలవారు. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానమునన్నున్నతిచుమల తాతాచార్యులుగారు వీరి వంశమువారే

శ్రీ పుట్టపర్తివారు 1914 మార్చి 28 వ తేదీన జన్మించారు. పెనుగొండ ఉన్నత పాఠశాలలో 3 వ ఫారం వరకు చదువుకొన్నారు అప్పటే వారికి కవితా కళకు నాంది ప్రస్తావన జరిగింది. తండ్రిగారు మంచి శిక్షణ యిచ్చారు, 'మా నాయనగారు గొప్ప పౌరాణికులు పురాణ శ్రవణము, తిక్కన భారత పఠనము నా కవిత్వ సృష్టికి మూలము" అని పుట్టపర్తి గారు చెప్పుకొంటారు. ఆ కాలముననే వారు 'పెనుగొండ లక్ష్మి" కావ్యం చెప్పారు పదహారవ ఏటనే వారి బాల్యములో జరిగిన యాద్యచిక పెనుగొండ నివాసము, పెనుగొండను చూచినప్పుడు దాని చరిత్ర తెలుసుకొన్నప్పుడు, వారికి కలిగిన భావాలను గ్రంథరూపంలో మొట్టమొదట పెట్టారు మచ్చుకు ఒక్క పద్యంలో పెనుగొండలోని శిల్ప సుందరిని చూచి-

"ఈటుకున్నూపుల జూచు చున్నయది నీగున్
జీర్ణిత్రోపాడు న
వ్వులలో బిచ్చి వినంబు నూర్కొనిరి యీ
పూబోడి యేదావి భా
వలతా స్వర్ధనుమంబొ: నేటికి న పూర్వ
ప్రౌఢి వంచియు మా
తలపుర్ శిక్షమున్నైన మాత్రముల
చన్వేలె నాడించుచున్,'

అని వర్ణించారు ఆంధ్ర దేశాన్ని వర్ణిస్తూ 'ఇది మా యాంధ్ర పవిత్ర రాజ్యరమ ఇందుదయం బందిన వల్ల చీమలకు నాంధ్రోర్వీగత స్వాధినూన దయా శాంతుల వెన్నతో విడిన చన్నన్ సందియమే లేదని మనంగా గానం చేసినారు. పెనుగొండలోని శిల్పులను వర్ణిస్తూ 'ఉలిచే రాలకు దక్కరింతలిడి అయుఃప్రాణమూర్వోయు శిల్పుల మాగాణ" మన్నారు పుట్టపర్తివారు ఈ పద్యంలోని "ఉలిచే రాలకు దక్కరింత లిడి" అన్న పద ప్రయోగానికి శ్రీ రాళ్ళపల్లి వారు మురిసి ముగ్ధులయినారంటే మరింక చెప్పనవసరంలేదు

1933 ఏప్రిల్ 'భారతి' మాసపత్రికలో కవితాపోటీ సమితి. తిరుపతివారి ద్వారా 'పెనుగొండలక్ష్మి' లోని పద్యాలు కొన్ని ప్రకటితమయినాయి: పండొమ్మిదేండ్లు నిండక మునుపే రచనా శక్తిమూలకముగ "భారతిలో" స్థానము సంపాదించటం- ఆశ్చర్యకరమైనది. ఈ 'పెనుగొండలక్ష్మి' కావ్యమే తదుపరి వారు మద్రాసు యూనివర్సిటీవారి 'విద్వాన్' పరీక్షకు హాజరయినప్పుడు పాఠ్యగ్రంథముగా నుండుట తటస్థించినది తాను వ్రాసిన కావ్యమునే దదివి పరీక్ష వ్రాయవలసివచ్చినది. ఇట్టి చిత్ర సన్నివేశము ఏ కవి జీవితమున జరిగియుండదు.

శ్రీ పుట్టపర్తివారు 'పెనుగొండ'లో వుంటూ వుండే కాలములోనే ఆంగ్ల పారస్యతాన్ని- అమూలాగ్రముగా చదువుకొన్నారు, ఆ సమయంలో అక్స్‌ఫర్డు యూనివర్శిటీలో ప్రొఫెసర్ శ్రీ శేషాద్రి పెద్ద జమాలప్పగారివద్ద కొంతకాలము సంగీతము నభ్యసించి కర్ణాటక సంగీతముపై కాళ్ళతమైన అధికారాన్ని సంపాదించుకొన్నారు.

శ్రీ పుట్టపర్తివారు సంగీతములో 3,000 కృతులు వ్రాశారు. వాటిలో 400 పాటలకు స్వరము కూర్చారు శివరంజని కంకరిలాంటి రాగాలను కర్ణాటక సంగీతంలో ప్రవేశపెట్టారు కనకాంగి గానమూర్తి యిత్యాది మాతన రాగాల్నే సృష్టించారు. శ్రీ రాళ్ళపల్లి వంటి గాన కళా ప్రపూర్ణులే పుట్టపర్తివారికి సంగీతంలో గల ప్రవేశాన్ని చూచి ముగ్ధులయ్యారంటే మరింక చెప్పనవసరంలేదు.

ఆయన 'కవిగా', 'వందితుడుగా', 'విమర్శకుడుగా', 'వక్తగా' 'తాత్వికుడుగా' 'బహుభాషావేత్తగా','సంగీత నాట్యకళావేత్తగా' గత మూడు దశాబ్దములుగా, ఆంధ్రదేశమునకు సుపరిచితులు వారు గీర్వాణము ఆంగ్లము ఆంధ్రము, కన్నడము తమిళము, మళయాళం, హిందీ, బెంగాలీ, ప్రాకృతము, పాళీ మాగాధి, అర్థమాగధి పైశాచి మున్నగు దక్షిణ భాషలలో మంచి పాండిత్యము కలవారు. రచనాశక్తియు గలవారు బౌద్ధ జైన మతముల పరిశోధన, విజయనగర చరిత్ర వారికి అభిమానము. శ్రీ సమర్థ రామదాస స్వామి వారికి అభిమానము. వారు హిందీనే ర్చుకొనే సమయంలో తులసీదాసు రామాయణాన్ని నిత్యపారాయణం ప్రారంభించి సుమారు 11 సంవత్సరములు కష్టపడి "హ్యాండబల్ వర్తిని"గా చేసుకొన్నారు దీనిని భావావేశముగా దదివి సత్కుటుంబ తన్మయము చేయగలశక్తి దక్షిణ భారతదేశమున వీరికి మాత్రమే కలదనుట అతిశయోక్తి కానేరదు శ్రీ పుట్టపర్తివారు, నేడు రష్యన్‌భాష నేర్చుకొంటున్నారంటే పాఠకులు ఆశ్చర్యపడకుండ కొంటారు వారి పటిమకు శ్రీ కనకమ్మగారు కూడ సంస్కృతాంధ్రముల నభ్యసించిన 'ఉభయ భాషావిదుషి."

రచనలు

శ్రీ పుట్టపర్తి వారి రచనలలో, గద్యము- పూలు గ్రంథములు పద్యము- అనవి గ్రంథములు ఇవి నేటి ఆంధ్ర దేశమున విశేషముగా ఆదరింపబడుచున్నవి.

శ్రీ సరస్వతీ పుత్రుల వారి తొలి కృతి పెనుగొండ లక్ష్మి. ఆ గ్రంథమును గురించి ఇదివరకే వివరింపబడియున్నది తర్వాత వారు 'షాశీ' అను ఖండ కావ్యమును రచించినారు. పుట్టపర్తి వారి రచనలలో 'షాశీ" వివిధ వృద్ధి రహస్యములను వెల్లడించు 'రసత్తత మగు ఉత్తమ ఖండ కావ్యముగ వెలసి, వెలలేని తులలేని దివ్యభూషణముగ కీర్తిగాంచినదని' శ్రీ బూదూరి రామానుజారెడ్డిగారు ఆ గ్రంథము యొక్క ముందుమాటలో తెలిపినారు. మచ్చుకు రెండు పద్యములు

పొదలదాటు పూవులజాచి మురిసిపొమ్ము:
కోసి తలలోన జెజిపెడు కుమతిగాకు—
కోమల తమ సౌందర్యార్చకుడవు గమ్ము
నిగుపెడు నాకటుచు నానింపబోకు"

'ఇదియె నిష్కామ మదియె కళార్చనంబు,
అదియె భగవంతునేవ, యయ్యదియె ప్రణయ
జీవనము శాంతికొలువు సజీవము క్తి
అదియె సర్వంబుగాని యన్యంబు లేదు"

ఈ ఖండ కావ్యమును అనాడే మద్రాసు యూనివర్సిటీ పాఠ్య గ్రంథముగ నుంచి ఆదరించినది

తులసీదాసు జీవితానికి సంబంధించిన కొన్ని మహత్తర ఘటనలను చిత్రించి 'సాక్షాత్కారము' అను కావ్యాన్ని తెలుగు ప్రజలకు అందించారు తులసీదాసుతోపాటు శ్రీ పుట్టపర్తి వారి హృదయ కడలిలోనూ భక్తి పారవశ్యంలో భక్తి తరంగాలతో పొంగి పరవళ్ళు త్రొక్కుతుంది. ఆ భక్తి పారవశ్యంలో వివిధ ఛందంలనేగాక గీతాలనుకూడా ఉపయోగించుకున్నారు సాధనకు సంబంధించిన అధ్యాయము సాక్షాత్కార యను కావ్యానికి తల మాణిక్యం వంటిదని చెప్పవచ్చును మచ్చుకు తులసీదాసు మాటల్లో రచింపబడిన ఒక పద్యం:-

"రసమో: వ్యంగమొ భావమో '
మరి యనల్పాలంకృతి న్యాసమో:
ఇనుమంతైన నెఱు గనోయి ప్రతునా:
యీ కొండలన్ జింత వె
క్కసమైనప్పుడు నేర్చికొంటి నదియే
కావ్యాత్మగా మారెనే
యనమాన వ్రతిభావభావమున
మోహచ్ఛేద కాక్షియమై."

మతసామరస్యాన్ని, కవుల కర్తవ్యాన్ని, కవితా ప్రయోజనాన్ని గురించి కూడా విశాల హృదయంతో, ఉదారబుద్ధితో తక్కువేళలో వివరించారు శ్రీ పుట్టపర్తివారు తన 21 వ యేటనే, ఈ కావ్యంలో.

రామచంద్రుని సాక్షాత్కారమైనట్లు మురిసి సమర్పించిన పాద్యము" ఖండకావ్యముగా వెలసినది. ఈ కావ్యాన్ని తమ ఆధ్యాత్మిక విద్యా గురువులు శ్రీశ్రీ సమర్థ నారాయణ మహారాజుగారికి అంకిత మిచ్చారు. మచ్చుకు రెండు పద్యములు:

"తడుణాజ్ఞ తుహిన ముక్తామాల బోలు నే
త్రముల దయార్ద్ర భావములతోడ
గంభీర భావ నిష్కాదుష దీప్తుల వర్షి
యొరనెట్టి విడిచిన వరిదితోడ
నవ రసాల కిసాల ప్రసవులాడుగ కాంతి
నాదిగొన్న జాంబుడు జడలతోడ
నావంటి వధికు లెందరినైన రక్షించ
జూచిన యరయ హస్తంబుతోడ
యజ్ఞవేదికవలె బవిత్రాదుణముల
నిండుచూపుల దిక్కులనుండి వెలుగ
మా గురుస్వామి! నాపాలి మదురమూర్తి!
వచ్చినాడమ్మ మాయింటివలకు నేడు!

"భయమురిలిగించు నొక యమానాన్యనాటి
విత్తదళర్వరిబోలు జీవితము నాది
లోకముల వెలిగించు దుందుడుకు దీపు
ఎక్కడి ఋషాసుబంధమో యీగురూణి"

జాతీయ తామ ఊతితో "గాంధీ మహాప్రస్థానం" రచించారు శ్రీ పుట్టపర్తి దంపతులు, శ్రీ కనకమ్మగారు 'మెరవడి మణిలీ' రచించగా, 'రెండవమణిలీ' పుట్టపర్తివారు రచించినారు "బాపూజీ" బ్రతికినప్పుడు పలకరించకపోయిన లోకంపైన వుండే ఘనాత్మకమైన ఒక భావచిత్రము మాత్రమే దీనికి విషయమని' పీఠికలో వారు తెలిపినారు.

మచ్చుకు శ్రీ కనకమ్మగారి పద్యమొకటి:
"సర్వజీవుల హృదులలో శాంతి దాంతి
రూపకై నిర్విసంటే యరూపమూర్తి
కాత్మతుసి ప్రసన్నాస్యహాస వికసి
తాబ్జనకు- వందనంబు సత్త్వైకగతికి"

శ్రీ నారాయణాచార్యులుగారి పద్యములలో రెండు మాత్రము:-

"ఏవోగీతిక లాకసంబున గుమాళించెన్-
మరత్పీల పీ
ణానాదంబులుగాగనోపు-మదికన్నా! యెంత
హర్షంబు మా
దైవంబున్ గ్రసియించి! దేవతలు పూజా
త్యుల్‌గదా! కాదనూ
యా వేళంబున వారికిన్ గలవు - సత్యం
బయ్యెపోనేటికిన్"

"అవతారంబవుదో! విటాతివో! సమగ్రా
నంద విర్లిప్తుదో
కవివో! బుద్ధి కనూహ్యవో ఇటిల తర్క-
గ్రంథివో! కాక—క
ర్మ విలాసంబుల వృద్ధిజెందు నొక సామా
న్యుండవో! బుద్ధికా

(మిగతా 6 వ పేజీలో)

వాసంతిక

ఎవరిదీ ఉగాది?

శ్రీ శ్రీ

[యుగళ గీతం]

అతడు: ఇదిగో ఇంకో ఏడాది.
ఎవరిదీ ఉగాది?
ఆమె: అడగాలా? ఇది నీదీ నాదీ
మన భావిసుఖాల పునాది.
అతడు: ఈ ఉగాది మనకిచ్చేదేది?
రోజు రోజుకీ తెచ్చేదేది?
ఆమె: రోజూ సూర్యుని తెస్తుంది
వెలుతురు కానుక లిస్తుంది
అతడు: వెలుతురు వెనకే చీకటిరేదా?
సుఖాల వెంబడి దుఃఖంరాదా?
ఆమె: దుఃఖంలోనే ఆశాదీపిక
చీకటిలోనే తారాగీతిక
అతడు: ఎవరికోసమూ ఆగదుకాలం
ఆమె: కాలంకోసే మారును లోకం
అతడు: కాలం మనదే, లోకంమనదే
ఆమె: అవితెచ్చే రుచులన్నీ మనకే

(ఎ. బి. ఆర్ కొఱన్యంతో)

విశాలాంధ్రలో:

కొత్త సీరియల్

ఏప్రియల్ 11 వ తేదీ ఆదివారంనుంచి

సుప్రసిద్ధ కన్నడ రచయిత్రి

శ్రీమతి "త్రివేణి" వ్రాసిన

సంఘర్షణ

తెలుగు అనువాదం: "కల్యాణి"

నెచ్చెలీ! కనువిప్పి ఈ శోభయాడు
విచ్చె వాసంతమ్ము చిగురించె మ్రోడు

దాసరి నాగవర్ధనరావు.

EXPORT HOUSE

RECOGNISED BY THE GOVERNMENT OF INDIA

LEADING EXPORTERS OF TOBACCO
TEA COIR GOODS - HANDICRAFTS
PRECIOUS STONES - JEWELLERY
CHEMICALS - CANNED FOOD PRODUCTS
And Many Other Commodities

OFFERS TO EXPORT

COMMODITIES MANUFACTURED IN DEPENDABLE QUALITY

Manufacturers Desirous Of Availing the Opportunity
Are Requested

TO CONTACT

NAVABHARAT ENTERPRISES
PRIVATE LTD.,

DELHI - CALCUTTA
BOMBAY - COCHIN
MADRAS - JAIPUR
HYDERABAD.

GUNTUR :: Andhra Pradesh